## పాఠశాలలో యూనిఫామ్ కిట్లు పంపిణి ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు

**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 11**

పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు డా”చదలవాడ అరవింద బాబు విదేశీ పర్యటన ముగించుకొని ప్రజా సేవలో పాల్గొన్నారు. నరసరావుపేట పట్టణంలో శుక్రవారం స్థానిక 3వ వార్డు నందు సిలోమాన్ ప్రభుత్వ పాఠశాల నందు విద్యార్థులకు యూనిఫామ్ కిట్లను అందించారు. తదుపరి విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించి భోజన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపాల్ చైర్మన్ నాగసరపు సుబ్బారాయగుప్తా, నరసరావుపేట బీజేపీ సమన్వయకర్త రంగిశెట్టి రామకృష్ణ, టీడీపీ జనసేన బీజేపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.



పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# ఏడాదిలో ఏ ప్రభుత్వం చేయని సంక్షేమం..

# అభివృద్ధి కూటమి ప్రభుత్వం చేసింది..

**తల్లికి వందనం. పింఛన్ల చెల్లింపులో ప్రభుత్వం చరిత్ర సృష్టించింది : ప్రత్తిపాటి.**

**15 ఏళ్లు చంద్రబాబు అధికారంలో ఉంటే అందరికీ న్యాయం జరుగుతుంది : ప్రత్తిపాటి**

**మూడు గ్రామాల్లో రూ.80 లక్షల అభివృద్ధి పనులు ప్రారంభించిన ప్రత్తిపాటి**









**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 11**

తల్లికి వందనం.. పింఛన్ల పంపిణీ చెల్లింపులో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కూటమి ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని, త్వరలోనే అన్నదాతా సుఖీభవ కింద అర్హత కలిగిన ప్రతిరైతుకు రూ.20వేల ఆర్థిక సాయం అందించనున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా శుక్రవారం ప్రత్తిపాటి చిలకలూరిపేట మండలంలోని మానుకొండవారిపాలెం, కుక్కపల్లివారిపాలెం, వేలూరు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తొలుత వేలూరులో రూ.38లక్షలతో %ష్ట్ర.ఇ.ఐ% కింద మరమ్మతులు చేపట్టిన నీటిశుద్ధి కేంద్రాన్ని ప్రత్తిపాటి పున:ప్రారంభించారు. కుక్కపల్లివారిపాలెంలో రూ.10లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. అనంతరం మానుకొండవారిపాలెంలో రూ.32లక్షలతో చేపట్టిన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణపనులకు శంఖుస్థాపన చేసి, సంగం డెయిరీ ఉత్పత్తిదారులకు స్వయంగా బోనస్ పంపిణీచేసి గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు.

**అర్హులకు పథకాలు అందకపోతే సచివాలయసిబ్బంది.. అధికారులే బాధ్యులు**


ఏడాదిలో కూటమిప్రభుత్వం చేసిన మంచి.. అభివృద్ధి దేశంలో మరే ప్రభుత్వం చేయలేదన్న ప్రత్తిపాటి.. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బంది, అధికారులదేనని స్పష్టంచేశారు. కూటమిప్రభుత్వం మరో 15 ఏళ్ల అధికారంలో ఉంటే ప్రజలతో పాటు, రాష్ట్రానికి కూడా ఎంతో మేలు జరుగుతుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఉన్నంతో ప్రజలకు మంచి చేయడానికి ముఖ్యమంత్రి ఎంతగానో తపన పడుతున్నారని ప్రత్తిపాటి చెప్పారు. ప్రభుత్వంపై.. చంద్రబాబు నాయకత్వంపై అసంతృప్తి లేకుండా అందరూ ఓర్పు సంయమనంతో ఆలోచించాలన్నారు. మానుకొండవారిపాలెం నాయకులు గట్టిగా వెంటపడి ప్రజల సమస్యతీర్చాలని పట్టుబట్టినందునే వాటర్ ట్యాంక్ నిర్మాణానికి నిధులు కేటాయించామన్నారు. గ్రామంలోని మిగతా అభివృద్ధి పనుల్ని కూడా ప్రాధాన్యతా క్రమంలో పూర్తిచేస్తామన్నారు.

**గతంలో చేసిన మంచి చెప్పుకోలేకే ఓడిపోయాం**

చేసిన మంచిని చెప్పుకోవడంలో విఫలమయ్యే గతంలో టీడీపీ ఓడిపోయిందని, ఇప్పుడు ప్రజలు వాస్తవాలు గ్రహించి ప్రభుత్వ పనితీరుపై తమ అభిప్రాయాలు చెప్పాల్సిందేనని ప్రత్తిపాటి చెప్పారు. తాను మంత్రిగా ఉన్నా కూడా నియోజకవర్గ అభివృద్ధి కోసం కాళ్లు అరిగేలా తిరిగానన్న ప్రత్తిపాటి, ఐదేళ్లలో రూ.4,200కోట్లు ఖర్చుపెట్టి ప్రజలకు మంచి చేశానన్నారు. గతపాలకులు.. గత ప్రభుత్వం మరలా రాకూడదనే ధృఢచిత్తంతో ప్రజలు కూటమిప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. సుపరిపాలనలో కూటమిప్రభుత్వం తొలి అడుగు మాత్రమే వేసిందని, చంద్రబాబు.. పవన్ కల్యాణ్ నాయకత్వం రాష్ట్రాన్ని, ప్రజల్ని కష్టాల నుంచి తప్పకుండా గట్టెక్కిస్తుందని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. పవన్ కల్యాణ్ కూడా చంద్రబాబు నాయకత్వంపై గట్టినమ్మకంతో ఉన్నారన్నారు. గ్రామాల్లోని ఎన్.ఆర్.ఐలు, వ్యాపారులు పీ–4లో భాగస్వాములై పేదల్ని ఆదుకోవాలని ప్రత్తిపాటి కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మధన్ మోహన్, షేక్ టీడీపీ కరీముల్లా, బండారుపల్లి సత్యనారాయణ, కందుల రమణ, అంబటి సోంబాబు, కొంద్రగుంట్ల శ్రీను, బొంత దాసు, కట్టా వెంకటేశ్వర్లు, కందిమల్ల రాజేశ్వరి, కిల్లి వీర రెడ్డి, సత్యనారాయణ రెడ్డి గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జప్రజలను చైతన్యవంతం చేయడంలో

# మీడియా పాత్ర ఎంతో కీలకం - జిల్లా కలెక్టర్



**మచిలీపట్నం,(పెన్ పవర్) జూలై,11:**

సమాజంలో మార్పు కోసం ప్రజలను అన్ని విధాలుగా చైతన్యవంతం చేయడంలో మీడియా పాత్ర ఎంతో కీలకం అని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. శుక్రవారం మచిలీపట్నం మండలం, వలందపాలెంలోని జీ కన్వెన్షన్ హాల్లో కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో వారి ఆధ్వర్యంలో వార్తలాప్ పేరుతో జర్నలిస్టులకు మీడియా కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొనగా, ఆయనతో పాటు ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సివిల్ జడ్జి కెవి రామకృష్ణయ్య, హిందూ న్యాయ కళాశాల ప్రిన్సిపల్ వీ ఎఫ్ రాయలు, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షుడు బండి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నా, ప్రభుత్వ నిర్ణయాలు, పథకాల ఉద్దేశం ప్రజలకు చేరాలన్నా మీడియా ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. క్షేత్రస్థాయిలో మీడియా నుంచి వచ్చే అభిప్రాయం (ఫీడ్ బ్యాక్) ప్రభుత్వాలకు ఎంతో ఉపయోగపడుతుందని, దీని ద్వారా లోటుపాట్లను సరి చేసుకునేందుకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని తద్వారా ఇది ప్రజలకు పరోక్షకంగా సహాయం చేస్తుందన్నారు.అయితే ప్రభుత్వం చేసే మంచి పనులను సైతం ప్రజలకు తెలియచెప్పాల్సిన అవసరం కూడా ఎంతో ఉందని చెబుతూ, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జిల్లాలో 16 మంది అనాధ పిల్లలను వివిధ ప్రాంతాలలో తల్లిదండ్రులకు దత్తత ఇచ్చామని అది తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని ఈ సందర్భంగా తెలియజేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన సందర్భంలో జిల్లాలో సాధించిన అభివృద్ధిని పుస్తక రూపంలో తీసుకొచ్చామని, ఆ సమాచారాన్ని మీడియాకు త్వరలోనే అందిస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకం పీఎం సూర్యఘర్ ఒక గొప్ప పథకం అని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్ట్నర్షిప్ (పి 4) విధానంతో సమాజంలోని ఆర్థిక అసమానతలను



తొలగించేందుకు, ధనిక కుటుంబాలు పేదవారిని దత్తత తీసుకుని వారి సంక్షేమ అభివృద్ధికి కృషి చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, దీనిపై ప్రచారం కల్పించి భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రకృతి వ్యవసాయంలోని ప్రయోజనాలను రైతులకు తెలియచెప్పాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని, సామాజిక బాధ్యతగా తీసుకొని రైతులను చైతన్యవంతం చేసేలా విజయవంతమైన రైతుల విజయగాధలను ప్రచురించాలని సూచించారు. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతనిస్తుందని, గత సంవత్సర కాలంలో మల్లవల్లి పారిశ్రామికవాడలో 377 పరిశ్రమల ఏర్పాటుకు భూ కేటాయింపులు చేశామని, ఇలాంటి అంశాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా ఉన్న జర్నలిజం, రాసే నిష్పక్షపాత వార్తల వల్ల సమాజంలో గొప్ప మార్పు తీసుకురావచ్చు అన్నారు. ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల పట్ల అవగాహన కల్పించాలని, ప్రజలను చైతన్యవంతం చేసే వార్తలను రాయాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సివిల్ జడ్జి కెవి రామకృష్ణయ్య మాట్లాడుతూ న్యాయ సేవాధికార సంస్థ ద్వారా బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఉచిత న్యాయ సేవలు అందిస్తున్న విధానాన్ని వివరిస్తూ, చట్టాలు, ఉచిత న్యాయ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. హిందూ న్యాయ కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ వివిధ మీడియా చట్టాలు, భావ ప్రకటనా స్వేచ్ఛ, రాజద్రోహం, పరువు నష్టం తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పిఐబి) కార్యకలాపాలు, అందిస్తున్న సేవలను ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఏడి రమేష్ చంద్ర పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మీడియా అవసరాలు తీర్చడం, విలేకరుల సమావేశాలు, కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, నీతి అయోగ్, ఎన్నికల సంఘం మొదలైన సంస్థల కార్యక్రమాల ప్రచారం తదితర విధులను పిఐబి నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డైరెక్టర్ పి రత్నాకర్, ప్రసార భారతి సీనియర్ కరస్పాండెంట్ కె నవీన్ కుమార్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎం వెంకటేశ్వర ప్రసాద్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.



## ఐటిసి బంగారు భవిష్యత్ సంస్థ నిర్మాణం



**పెన్ పవర్, గుంటూరు, జులై: 11**

గుంటూరు నగరంలో ఐటిసి బంగారు భవిష్యత్ నగరపాలక సంస్థతో కలిసి సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, కమ్యూనిటి టాయ్ లెట్స్ నిర్మాణం, స్కూల్స్ ల్లో డైనింగ్ హాల్స్ నిర్మాణం చేయడం అభినందనీయమని కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఐటిసి బంగారు భవిష్యత్ సంస్థ నిర్మాణం చేసిన స్థానిక ఎన్జీఓ కాలనీ మునిసిపల్ స్కూల్లో విధ్యార్ధినీల కోసం డైనింగ్ హాల్, తుఫాన్ నగర్ లో కమ్యూనిటి టాయ్ లెట్స్ ను పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు గల్లా మాధవితో కలిసి కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గత 25 ఏళ్లుగా ఐటిసి గుంటూరు నగరంలో పలు సేవా, ప్రజలకు పర్యావరణం పట్ల అవగాహన కల్గించడానికి నగరపాలక సంస్థతో కలిసి కృషి చేస్తుందన్నారు. ప్రధానంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పట్ల ప్రజలకు అవగాహన కల్గించడంలో ప్రత్యేక కృషి చెస్తుందన్నారు. తుఫాన్ నగర్ లో కమ్యూనిటి టాయ్ లెట్స్ నిర్మాణం ద్వారా షుమారు 35 పేద కుంటుంబాలు నివశించే ప్రాంతంలో బహిరంగ మలమూత్ర విసర్జన లేకుండా చేసారన్నారు. అలాగే ఎన్జీఓ కాలనీ మునిస్పల్ స్కూల్ ల్లో ప్రత్యేకంగా విధ్యార్ధినీల కోసం షుమారు 2 వందల మంది సామర్ధ్యంతో డైనింగ్ హాల్ నిర్మాణం చేయడం అభినందనీయమన్నారు. సదరు స్కూల్ ల్లో తడి వ్యర్ధాలను 45 రోజుల పాటు శాస్త్రీయ పద్దతిలో నిర్వహించి, ఎరువు తయారు చేసి, మొక్కలకు వినియోగిస్తున్నారన్నారు. శాసన సభ్యులు గల్లా మాధవి మాట్లాడుతూ పర్యావరణం పట్ల ప్రజల్లో అవగాహన కల్గించడానికి, పిల్లలు ఆరుబయట ఆహారం తీసుకోకుండా డైనింగ్ హాల్ నిర్మాణం చేసిన ఐటిసి సంస్థ ప్రతినిధులను అభినందిస్తున్నామన్నారు.స్కూల్ ల్లో వ్యర్ధాల, వర్షం నీటి నిర్వహణ చేయడంలో ఐటిసి కృషి ద్వారా విద్యార్ధులకు వాటి పట్ల ఆసక్తి పెరిగి ఇంటిలో కూడా అమలు చేయడానికి వీలు కల్గుతుందన్నారు. ఐటిసి ఏబిడి వైస్ ప్రెసిడెంట్ వీరా స్వామీ మాట్లాడుతూ తుఫాన్ నగర్ లో రూ.12 లక్షలతో కమ్యూనిటి టాయ్ లెట్స్, ఎన్జీఓ కాలనీ మున్సిపల్ స్కూల్ ల్లో రూ.8 లక్షలతో డైనింగ్ హాల్ నిర్మాణం చేసి అందించామని తెలిపారు. ఇప్పటికే నగరంలో ఐటిసి బంగారు భవిష్యత్ ద్వారా పలు కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఐటిసి బంగారు భవిష్యత్ పిఎం గౌరీ నాయుడు, ఫినిష్ సొసైటీ మేనేజర్ నారయణ, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యాలయంలో ప్రజావేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమం




**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 11**

పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజావేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబు పాల్గొన్నారు. అనంతరం ప్రజల నుండి 100 కి పైగా వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ప్రతి విన్నపానికి ప్రభుత్వం స్పందించే విధంగా తాము శ్రమిస్తున్నామని అన్నారు. వచ్చిన దరఖాస్తుల్లో తాగునీటి సరఫరా లోపాలు, డ్రైనేజీ సమస్యలు, రేషన్ కార్డులు, విద్యుత్ బిల్లుల సమస్యలు, పెన్షన్లలో జాప్యం, రోడ్ల మరమ్మతులు, ఆరోగ్య సంబంధిత ఇబ్బందులు వంటి అంశాలు ఉన్నాయి. వీటిని తక్షణమే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు. ప్రజల భాగస్వామ్యం లేకుండా సమస్యల పరిష్కారం సాధ్యం కాదని, ప్రజల చొరవతోనే సమర్థమైన పాలన సాధ్యమవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో నెలకు కనీసం రెండు సార్లు ప్రజావేదిక నిర్వహించేలా కార్యాచరణ రూపుదిద్దుకుంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సమన్వయకర్త రంగిశెట్టి రామకృష్ణ, టిడిపి పార్టీ నాయకులు వాసిరెడ్డి రవి, ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లాప్రోస్కోపీ విభాగాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద్ బాబు





**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 11**

పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలోని వినుకొండ రోడ్డులో ఉన్న మాతాశ్రీ హాస్పిటల్‌లో (3డి/4కె) లాప్రోస్కోపీ విభాగాన్ని శుక్రవారం డా" చదలవాడ అరవింద్ బాబు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యేను హాస్పిటల్ యాజమాన్యం ఘనంగా ఆహ్వానించి సత్కరించారు. అనంతరం హాస్పిటల్ అధినేత రామచంద్రరెడ్డి, లేటెస్ట్ 3డి/4కె లాప్రోస్కోపీ పరికరాల పనితీరు, ప్రత్యేకతలు, ప్రయోజనాలు, అలాగే దీనివల్ల శస్త్రచికిత్సల సమయంలో వస్తున్న మార్పులు తదితర విషయాలను ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా" చదలవాడ మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో పేద, మధ్య తరగతి ప్రజలకు అధునాతన సాంకేతికతతో కూడిన వైద్యసేవలు అందుబాటులోకి రావడం అభినందనీయం అని అన్నారు. అత్యాధునిక లాప్రోస్కోపీ టెక్నాలజీ ద్వారా అత్యల్ప ఖర్చుతో అధిక నాణ్యత కలిగిన శస్త్రచికిత్సలు జరిగే అవకాశం ఉందన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఇలాంటి సేవలు మరెన్నో చేయాలనీ ఆసుపత్రి యాజమాన్యాన్ని కోరారు. పేదలకు తక్కువ ఖర్చుతో మంచి వైద్యం అందించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్న మాతాశ్రీ హాస్పిటల్ సేవలను ఎమ్మెల్యే ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, బీజేపీ సమన్వయకర్త రంగిశెట్టి రామకృష్ణ, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం.

**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 11**



మండల కేంద్రమైన భట్టిప్రోలు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో శనివారం మండల పరిధిలోని గ్రామాల అన్నింటిలో విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని భట్టిప్రోలు సబ్ స్టేషన్ ఏఈ ఎం.శాంత కుమారి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపల్లె నుండి భట్టిప్రోలు వరకు ఉన్న విద్యుత్ మెయిన్ లైన్ మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 3 వరకు విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని ఆమె తెలిపారు. ఈ అసౌకర్యాన్ని ప్రజలు, వినియోగదారులు తెలుసుకొని సహకరించవలసిందిగా ఆమె కోరారు.

# ముఖ్యమంత్రి ఆలోచనను అధికారులు సమర్థవంతంగా అమలుచేయకుంటే ఎలా? : ప్రత్తిపాటి

**రోజుకి 300 క్వింటాళ్లు మాత్రమే కొంటే, నియోజకవర్గంలోని 99వేల క్వింటాళ్లు, రాష్ట్రంలోని నిల్వలన్నీ ఎప్పుడు కొంటారు? : ప్రత్తిపాటి**

**ప్రభుత్వం సదుద్దేశంతో చేపట్టిన కొనుగోళ్లలో జాప్యాన్ని, సమస్యల్ని పరిష్కరించాల్సిన అధికారులు ఉదాసీనంగా ఉండటమేంటి? : ప్రత్తిపాటి**

**రైతుల ఇబ్బందుల దృష్ట్యా, యుద్ధప్రాతిపదికన కొనుగోళ్లు జరిగేలా మంత్రితో మాట్లాడతాను : ప్రత్తిపాటి**

**యడ్లపాడు స్పైసెస్ పార్క్ పొగాకు కేంద్రంలో కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యంపై యంత్రాంగంపై అసహనం వ్యక్తం చేసిన ప్రత్తిపాటి.**

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 11 :**


చిలకలూరిపేట: యడ్లపాడు చిలకలూరిపేట పొగాకు కొనుగోలు కేంద్రాల్లో 20 రోజుల్లో కేవలం 5వేల క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేశారని, ప్రభుత్వ లెక్కల ప్రకారమే చిలకలూరిపేటలో 99వేల క్వింటాళ్ల నిల్వఉందని, ఇలా కొంటే మొత్తం పొగాకు ఎప్పటికి కొంటారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అధికారుల్ని ప్రశ్నించారు. శుక్రవారం ఆయన యడ్లపాడు స్పైసెస్ పార్క్ లోని కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. రైతుల సమస్యలు విన్న ప్రత్తిపాటి కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యంపై అధికారుల్ని నిలదీశారు.

**కొనుగోళ్ల వివరాల నమోదులో జాప్యాన్ని నివారించండి..**

రైతుల, కొనుగోళ్ల వివరాలు నమోదు చేయడంలో జరిగే జాప్యాన్ని నివారించాలని, అవసరమైతే మాన్యువల్ గా వివరాలు తీసుకొని రైతులకు ఇబ్బందిలేకుండా చూడాలన్నారు. ముఖ్యమంత్రి సదుద్దేశంతో రైతులకు న్యాయం చేయడానికి చేపట్టిన విధానంలోని లోపాల్ని సవరించాల్సిన బాధ్యత అధికారులేదనని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు.

**రోజుకు 300 క్వింటాళ్లు కొంటే మొత్తం పొగాకు ఎప్పటికి కొంటారు?**

రోజుకు 300 క్వింటాళ్లు మాత్రమే కొనడంపై రైతులుతీవ్ర అసంతృప్తితో ఉన్నారని, ఇదేవిధంగా కొనుగోళ్లు జరిగితే మొత్తం పొగాకు ఎప్పుడు కొంటారని ప్రత్తిపాటి మార్క్ ఫెడ్ అధికారుల్ని నిలదీశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పొగాకు రైతులకు న్యాయం చేయాలని ప్రత్తిపాటి యంత్రాంగాన్ని ఆదేశించారు. సకాలంలో కూలీలు దొరక్క రైతులు పండాకును కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తున్నారని, దానికి కూడా క్వింటాకు రూ.4 నుంచి రూ.5వేలు చెల్లించేలా చూడాలన్నారు. కొనుగోళ్లలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై అప్పటికప్పుడే మార్క్ ఫెడ్ ఎండీ ఢిల్లీ రావుతో మాట్లాడిన



ప్రత్తిపాటి... ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన అంశాల్ని ఆయనకు తెలియచేశారు. మరలా పంటలు వేసే సమయం వచ్చినా కొనుగోళ్లు పూర్తికాకుంటే ఎలాగన్న ప్రత్తిపాటి... యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టి ఒక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి అయినా రైతులకు న్యాయం చేయాలన్నారు.

**యుద్ధప్రాతిపదికన కొనుగోళ్లు జరిగేలా మంత్రితో మాట్లాడతాను**

యుద్ధప్రాతిపదికన కొనుగోళ్లు జరిగేలా సమస్యపై వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడితో మాట్లాడతానన్న ప్రత్తిపాటి, అవసరమైతే ముఖ్యమంత్రితో కూడా చర్చిస్తానన్నారు. చివరి ఆకు వరకు కొనాలన్న ముఖ్యమంత్రి ఆదేశాలు క్షేత్రస్థాయిలో అమలు కాకుంటే ప్రభుత్వానికి



ఎంతచెడ్డపేరు వస్తుందో యంత్రాంగం ఆలోచించాలన్నారు. సాంకేతిక కారణాలు.. సరుకు నాణ్యత... ఇతరత్రా అంశాలను సాకుగా చూపి, గొప్పపనిని నీరుగారుస్తూ, రైతులకు అన్యాయం చేస్తుంటే చూస్తూ ఊరుకోబోమని ప్రత్తిపాటి హెచ్చరించారు. పొగాకు కొనుగోలు కేంద్రం పరిశీలనకు వెళ్లిన ఎమ్మెల్యే వెంట టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, కామినేని సాయిబాబు, జవ్వాజి మధన్ మోహన్, కందుల రమణ, గంగా శ్రీనివాసరావు, పిచ్చయ్య, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సహోద్యోగి కుటుంబానికి అండగా నిలిచిన 2009 బ్యాచ్ కానిస్టేబుళ్లు

**మృతుడు బిల్లా రమేష్ కుటుంబాన్ని ఆదుకునేందుకు రూ.1,58,500/- రూపాయలు సమకూర్చిన మిత్రబృందం**



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 11**

జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు, ఆర్థిక సహాయాన్ని రమేష్ అమ్మమ్మకు అందజేసిన చీరాల డీఎస్పీ మోయిన్

ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన 2009 బ్యాచ్ కానిస్టేబుల్ బిల్లా రమేష్ ఇటీవల అకాల మరణం చెందిన విషయం తెలిసిందే. ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని నిశ్చయించుకున్న తోటి బ్యాచ్ పోలీస్ సిబ్బంది అందరూ కలిసి రూ.1,58,500/- నగదు సమకూర్చారు. ఆ మొత్తాన్ని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు చీరాల డీఎస్పీ మోయిన్ శుక్రవారం స్వయంగా వేటపాలెంలోని బిల్లా రమేష్ ఇంటి దగ్గరకు వెళ్ళి వృద్ధాప్యంలో ఉన్న వాళ్ళ



అమ్మమ్మ ని పరామర్శించి నగదును అందజేసినారు. రమేష్ చిన్నతనంలోనే తల్లిని కోల్పోయినాడు. ఈ క్లిష్ట సమయంలో ఆయన అమ్మమ్మ దాసరి సుబ్బులు తల్లి స్థానంలో ఉండి అన్ని బాధ్యతలను భుజాన వేసుకొని రమేష్ ను పెంచి పోషించారు. రమేష్ అకాల మరణంతో కుటుంబం తీవ్ర శోకంలో మునిగిపోయింది. ఈ కష్టకాలంలో 2009 కానిస్టేబుల్ బ్యాచ్‌కు చెందిన రమేష్ మిత్రులు, ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలన్న సంకల్పంతో స్వచ్ఛందంగా రూ.1,58,500/- నగదు సేకరించారు. ఆ మొత్తాన్ని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు, చీరాల డీఎస్పీ మోయిన్ స్వయంగా వేటపాలెం లోని బిల్లా రమేష్ ఇంటి దగ్గరకు వెళ్లి, ఆ మొత్తాన్ని వృద్ధాప్యంలో ఉన్న రమేష్ అమ్మమ్మ దాసరి సుబ్బులు కి అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ సహోద్యోగుల మధ్య ఉన్న మానవతా విలువలు, సానుభూతి, అండగా నిలబడే భావన స్పష్టంగా వెల్లడైంది. ఇది ఇతర ఉద్యోగులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 2009 బ్యాచ్ కు చెందిన కానిస్టేబుల్ లు పాల్గొన్నారు.

# ఒక్క ఫోన్ కాల్ చేస్తే స్పందిస్తా.ఎమ్మెల్యే నసీర్




**పెన్ పవర్, గుంటూరు, జులై. 11**

ప్రతి గడపలోనూ సంతోషం అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు వేగవంతం మారుతీ నగర్ లో సుపరిపాలన-మన ఎమ్మెల్యే తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ రాష్ట్రంలో సుపరిపాలన సువర్ణ అధ్యాయమని, నియోజకవర్గ ప్రజలకు ఏ సమస్య వచ్చినా మీ నసీర్ ఉన్నాడని గుర్తుంచుకోండని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. సుపరిపాలన- మన ఎమ్మెల్యే తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నగరంలోని నాలుగో వార్డు మారుతి నగర్ ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ అభివృద్ధి సారథికి ఘన స్వాగతం పలికారు. తమ జీవితాల్లో వెలుగులు నింపేందుకు నడుంకట్టిన తమ నాయకుడును మనసారా ఆశీర్వదించారు. చెల్లీ.. మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ కు వచ్చారా ? ఎలా జరిగింది ? మీ బిడ్డల భవిష్యత్తుకు విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ బంగారు బాటలు వేస్తారని తెలిపారు. ఇక మీ పిల్లల గురించి చింతే లేదని, రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దబోతున్నారని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు విజనరీ లీడరని తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో విద్య, వైద్య రంగాల్లో ఉన్నతమైన ప్రగతి సాధిస్తున్నామని వెల్లడించారు. విద్యాపరంగా అన్ని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక కృషి చేస్తున్నామని, వైద్య రంగంలో దాతలు, ప్రభుత్వ సహకారంతో మెరుగైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జీజీహెచ్ రూపురేఖలు మార్చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా వైద్యానికి ఇక్కడికే వస్తున్నారని చెప్పారు. ప్రతి గడపలోనూ సంతోషం కనిపిస్తోందని అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో విద్యాపరంగా ఎలాంటి అవసరం వచ్చినా తనను సంప్రదిస్తే వెంటనే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు అన్ని వార్డుల్లో రోడ్లు, సీసీ డ్రెయిన్ల నిర్మాణానికి పనులు ప్రారంభించామని తెలిపారు. కొన్ని పనులు పూర్తయ్యాయని, మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయని వెల్లడించారు. వీటిని కూడా యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సజీలా, మాజీ డిప్యూటీ మేయర్ గౌస్, రబ్బాని, హుస్సేన్, జాగర్లమూడి శ్రీనివాసరావు, అన్వర్, గుడిపల్లి వాణి, అచ్చయ్ కిరణ్, నాగిరెడ్డి, శ్రీను నాయక్, అందే వెంకట్, ఆషా, సద్దాంహుస్సేన్, ఇర్షాద్, నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పేటలో సీనియర్ టీడీపీ నేత వడ్డాని మార్కు బాబు కన్నుమూత

**నివాళులర్పించిన చైర్మన్ షేక్ రఫాని**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 11 :**

పట్టణంలోని 12వ వార్డుకు చెందిన సీనియర్ టీడీపీ నాయకులు వడ్డాని మార్కు బాబు ఈరోజు మృతి చెందారు. మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని నివాసానికి చేరుకుని నివాళులర్పించారు. ఈ సందర్భంగా షేక్ రఫాని మాట్లాడుతూ, మార్కు బాబు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వార్డులోని పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు కూడా మార్కు బాబు భౌతికకాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## డ్రైన్లు శుభ్రం చేయడం లేదని ప్రజల నుండి ఫిర్యాదులు. కమిషనర్ పులి శ్రీనివాసులు.



**పెన్ పవర్, గుంటూరు, జులై: 11.**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో త్రాగునీటి సరఫరాలో ఇంజినీరింగ్ అధికారులు, కార్యదర్శులు భాధ్యతగా, అప్రమత్తంగా ఉండాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. శుక్రవారం కమిషనర్ స్తంబాల గరువు, గుజ్జనగుండ్ల రిజర్వాయర్లను డ్రోన్ ద్వారా పరిశీలించి సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి రిజర్వాయర్ ని నిర్దేశిత గడువు మేరకు శుభ్రం చేయాలన్నారు. ఎమినిటి కార్యదర్శులు తప్పనిసరిగా త్రాగునీటి సమయంలో క్లోరిన్ శ్యాంపిల్స్ సేకరించాలని, ఎక్కడైనా కలుషిత నీటి సరఫరాని గుర్తిస్తే తక్షణం ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి సమస్య పరిష్కారం చేయాలని ఆదేశించారు. అలాగే పైప్ లైన్ లీకులను ఎప్పటికప్పుడు మరమత్తు చేయించాలని, త్రాగునీటి సరఫరాలో అప్రమత్తంగా ఉండాలన్నారు. రిజర్వాయర్లను శుభ్రం చేసిన వివరాలను ప్రత్యేకంగా రిజిస్టర్ ఏర్పాటు చేసి, నమోదు చేయాలని ఆదేశించారు. ఆయా రిజర్వాయర్ల పరిధిలో పచ్చదనం పెంపుకు కేటాయించిన మొక్కలను నాటి, వాటిని సంరక్షించాలన్నారు. అనంతరం పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించి, కార్మికులు మధ్యాహ్నం సమయంలో డ్రైన్లు శుభ్రం చేయడం లేదని ప్రజల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని, ఇన్స్పెక్టర్లు, ఎస్ఎస్ లు మధ్యాహ్నం సమయంలో కార్మికుల పనితీరుని మెరుగ్గా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రధాన ప్రాంతాల్లో బ్లాక్ స్పాట్స్ లేకుండా నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ చేయాలని, కమర్షియల్ సంస్థలు వ్యర్థాలను రోడ్ల మీద వేయకుండా నోటీసులు ఇవ్వాలన్నారు. పర్యటనలో ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ చైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టిన పరుచూరి

**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 11**

మండల కేంద్రమైన భట్టిప్రోలు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్ పర్సన్ గా పరుచూరి రమేష్ సంఘ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. చైర్ పర్సన్ రమేష్ మరియు ఇరువురు పర్సన్స్ కూడా ప్రమాణ స్వీకారం చేసి మినిట్ బుక్ లో సంతకాలు చేశారు. స్థానిక పిఎసిఎస్ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో చైర్ పర్సన్ రమేష్ కు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు శాలువాలు కప్పి పూలదండలతో సత్కరించారు. అదేవిధంగా పిఎసిఎస్ సీఈవో వేములపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంఘం సిబ్బంది చైర్పర్సన్ ను శాలువాలతో, పూలమాలలతో,బొకేలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మోటూరు పుణ్య శ్రీనివాసరావు, వేములపల్లి జగన్నాథరావు,వాకా శేషబాబు,దినకర్ బాబు తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# పర్రె కోటయ్య కు గౌరవ డాక్టరేట్ ప్రధానం

**బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై నిరంతర కృషికి వరించిన "భారత్ సేవా రత్న" జాతీయ పురస్కారం**

**ఆటో డ్రైవర్ స్థాయి నుండి అంచలంచెలుగా ఎదిగిన కోటయ్య ప్రస్థానం..**



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 11**

ఓ ప్రజా సంఘ నాయకుడిగా... ఎమ్మెల్యే అభ్యర్థిగా...ఎంపీ అభ్యర్థిగా..



అలుపెరగని పోరాట యోధుడిగా.... చిన్న ప్రారంభం నుండి గొప్ప విజయాల వైపు సాగిన ఈ ప్రయాణం గిరిజనుల గుండెల్లో గుడి కట్టుకుంది. హైదరాబాద్ చిక్కడపల్లి , త్యాగరాయ గాన సభ కళా దీక్షితులు హాల్ నందు మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ పర్రె కోటయ్యకు ఘన సత్కారం. జాతీయ అవార్డు మరింత బాధ్యతను పెంచింది - పర్రె కోటయ్య శుక్రవారం హైదరాబాద్ పట్టణంలో మనం ఫౌండేషన్ సంస్థవారు జై భీమ్ రావు భారత్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు పర్రె కోటయ్యకు గౌరవ డాక్టర్ ప్రధానం చేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై అలుపెరగని కృషి చేసినందుకు గాను డాక్టర్ పర్రె కోటయ్యకు భారత్ సేవా రత్న జాతీయ పురస్కారం లభించడం విశేషం. బాపట్ల జిల్లా నగరం మండలం పెద్దపల్లి శివారు దేవరకొండ వారి పాలెం అనే మారుమూల గ్రామం నుండి ఒక సామాన్య ఆటో డ్రైవర్ గా మొదలైన పర్రె కోటయ్య ప్రస్థానం నేడు భారత్ సేవరత్న జాతీయ పురస్కారం వరకు కొనసాగింది. ప్రజా సంఘ నాయకుడిగా డాక్టర్ పర్రె కోటయ్య ప్రభుత్వంచే అలక్ష్యం చేయబడిన గిరిజనులకు బాసటగా నిలచి... గిరిజనులు నివసించడానికి ఇండ్ల స్థలాలు, వారి జీవనానికి జాతీయ ఉపాధి పని కార్డులు, రేషన్ కార్డులు , గుర్తింపు లేని గిరిజనుల జీవితాలకు గుర్తింపు కార్డు ( ఆధార్ కార్డు ) అందించడంలో అలుపెరగని పోరాటం చేసి గిరిజన గుండెల్లో గుడి కట్టుకున్నాడు. కరోనా కష్టకాలంలో ఊరి వెలుపల ఉన్న గిరిజనులకు అన్నదాత గా గిరిజనుల కడుపు నింపి విశేషమైన సేవలు అందించాడు. పారిశుద్ధ్య కార్మికులు,అంగన్వాడీ కార్యకర్తల జీతాల పెంపు విషయమై పలు నిరసన కార్యక్రమాలలో పాల్గొని కార్మికులకు అండగా ప్రభుత్వానికి తన దిక్కార స్వరాన్ని వినిపించాడు. ప్రజా సమస్యల పరిష్కారంలో తన సేవలు విస్తృతస్థాయిలో అందించుటకు వరుసుగా 2019 సార్వత్రిక ఎన్నికలలో ఇండియన్ లేబర్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా,2024 జై భీమ్రావు భారత్ పార్టీ తరఫున ఎంపీగా నామినేషన్ వేసి క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు రూపుమాపడానికి పోటీ చేశాడు. ఈ సందర్భంగా మనం ఫౌండేషన్ అధినేత డాక్టర్ చక్రవర్తి మాట్లాడుతూ... 18 దేశాల్లో తన ఫౌండేషన్ ద్వారాసేవలు అందిస్తున్నామని... మనం ఫౌండేషన్ తరఫున పర్రె కోటయ్యకు గౌరవ డాక్టరేట్, జాతీయ పురస్కారం అందించడం ఎంతో సంతోషమని తెలిపారు. "భారత సేవా రత్న" జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ కోటయ్య మాట్లాడుతూ.. తాను చేసిన చిన్న చిన్న సేవ కార్యక్రమాలకు గుర్తింపు లభించడం ఎంతో ఆనందంగా ఉందని, జాతీయ పురస్కారం అందుకోవటం మరింత బాధ్యత పెంచిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జై భీమ్రావ్ భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దోవ రమేష్ రాంజీ, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ అసిస్టెంట్ కమాండెంట్ సుబ్బారావు ( రిటైర్డ్), యోగివేమన విశ్వవిద్యాలయ ఎగ్జిక్యూటివ్ బాడీ సభ్యులు, మనం ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తి, అభిలాష న్యూస్ చీఫ్ ఎడిటర్ శ్రీకాంత్ కోంద్రు, స్టేట్ బ్యూరో చీఫ్ పెరికల బాబు తదిరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో కారంపూడి పంచాయతీ నీటిసరఫరా ఉద్యోగి ఖాసీం మృతి

**మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన పంచాయతీ సర్పంచ్, సిబ్బంది, టీడీపీ నాయకులు**

**మృతుని కుటుంబానికి 20వేలు ఆర్థిక సహాయం అందించిన కారంపూడి సర్పంచ్ బాణావత్. బాలునాయక్ సరస్వతిభాయి మరియు సిబ్బంది**



పెన్ పవర్ కారంపూడి జులై వ11

అనారోగ్యంతో మేజర్ పంచాయతీ కారంపూడికి చెందిన వాటర్ సప్లై కాంట్రాక్టు ఉద్యోగి షేక్. ఖాసీం శనివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న కారంపూడి సర్పంచ్ బాలునాయక్ సరస్వతిభాయి పంచాయతీ సెక్రటరీ కాసిన్య నాయక్, తోటి సిబ్బంది మృతుని నివాసానికి వెళ్లి ఖాసీం మృతి పట్ల సంతాపం ప్రకటించి శ్రద్ధాంజలి ఘటించారు. మృతుని కుటుంబానికి సర్పంచ్ బాలునాయక్ సరస్వతిభాయి మరియు సిబ్బంది 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు బొమ్మిన. శేషగిరి, మాజీ పట్టణ అధ్యక్షులు కటికల. బాలకృష్ణ, టీడీపీ నాయకులు తండా. మస్తాన్ జానీ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గురువును సత్కరించిన మహిళా భక్తులు

**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 11**

భట్టిప్రోలు హేమ విఠలేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఉదయం గాయత్రి హవనం, అనంతరం గురుపూజోత్సవం జరిగింది.బాలా త్రిపుర సుందరి మహిళా సమాజం వారి ఆధ్వర్యంలో సమాజ వ్యవస్థాపకులు దేవస్థాన అభివృద్ధి కమిటీ కన్వీనర్ అల్లం వెంకటేశ్వరరావు ను బాలా త్రిపుర సుందరి సమాజం వారు గురు స్థానంలో పూజించి సత్కరించారు.సమాజ సభ్యులు, ఉపదేశములు పొందిన వారు,విశేషంగా సత్కరించారు.ప్రతి పౌర్ణమి రోజు ఉదయం గాయత్రి పరివార్ సభ్యుల చేత హోమం జరపబడుతుంది. సాయంత్రం లలితా త్రిపుర సుందరి దేవికి,బాలా త్రిపుర సుందరి మహిళా సమాజం సభ్యుల చేత,భక్తుల చేత పౌర్ణమి పూజ చేయబడుతుంది. ఆషాడ మాసంలో వారాహి నవరాత్రులు ఆశ్వయుజ మాసంలో దేవి నవరాత్రులు, మాఘ మాసంలో శ్యామలా నవరాత్రులు కార్తీక మాసంలో నూ పండుగ, పర్వదినాల్లోనూ ఈ దేవస్థానంలో కార్యక్రమాలు జరుగుతాయి. గురుపూజోత్సవంలో కె.వి రామారావు, తూనుగుంట్ల ఝాన్సీ రాణి గారు,నాగ లక్ష్మి, నాగరాజ కుమారి, వాణి,ఉష,శ్రీదేవి, దాక్షాయిని,మాధురి, బాల,శివ పార్వతి, వెంకటరత్నం, గిరిజాలక్ష్మి,వరలక్ష్మి, వెంకట్రావు,సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సూపరిపాలనలో తోలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు



**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 11**

పల్నాడు జిల్లా నరసరావుపేటలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఏర్పాటుచేసిన స్టానికి 31,32 వార్డులలో సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. వార్డుకు వచ్చిన ఎమ్మెల్యేను వార్డు నాయకులు ఘనంగా ఆహ్వానిచారు. అనంతరం వార్డులో ఉన్న వినాయకుని గుడి, జెండా చెట్టు వద్ద ప్రత్యేక పూజలు చేసారు. తదుపరి వార్డు నాయకులు కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య, మంచినీరు, వీధి దీపాలు, సచివాలయ సిబ్బంది పనితీరు గురించి ఆరాతీశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమలను వివరించారు విద్య వ్యవస్థలో మంత్రి లోకేష్ తీసుకోవచ్చిన పలు అంశాలను వివరించారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అందరు చదువుకోవాలనే ఆశయంతో పిల్లలందరికి తల్లికి వందనం అందించారని తెలిపారు. ఎటువంటి సమస్యలున్న నియోజకవర్గంలో ఎప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయాల పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగవరపు సుబ్బరాయ గుప్త, పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టుపల్లి సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు శేఖర్, పార్టీ సీనియర్ నాయకులు వాసిరెడ్డి రవీంద్ర, అబ్దుల్ గఫార్, బీజేపీ సమన్వయకర్త రంగిశెట్టి రామకృష్ణ, మన్నన్ షరీఫ్, టీడీపీ జనసేన బీజేపీ కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం.ఆర్.ఎఫ్ సాయం లక్షలాది పేద కుటుంబాల్లో వెలుగులు నింపుతోంది

**54 మంది లబ్ధిదారులకు రూ.35.17లక్షల విలువైన సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ప్రత్తిపాటి.**

**ముఖ్యమంత్రి సహాయ నిధి సొమ్మును పేదలకు ఇవ్వడానికి జగన్ కు మనసురాలేదు : ప్రత్తిపాటి**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 11 :**

ముఖ్యమంత్రి సహాయ నిధి (సీ.ఎమ్.ఆర్.ఎఫ్) సాయం లక్షలాది పేద కుటుంబాల్లో వెలుగులు నింపుతోందని, ప్రాణాంతక వ్యాధులతో బాధపడేవారికి నాణ్యమైన వైద్యసేవలు అందిస్తోందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. శుక్రవారం ఆయన తన నివాసంలో పలువురు లబ్ధిదారులకు సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 54 మందికి మొత్తం రూ.35.17లక్షల విలువైన చెక్కుల్ని అందించిన అనంతరం ప్రత్తిపాటి వారితో మాట్లాడారు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉండేవారు అనారోగ్యసమస్యలతో మంచం పడితే, ఆ కుటుంబాలు దిక్కుతోచని స్థితికి చేరుకుంటాయన్న ప్రత్తిపాటి, పేదల కన్నీళ్లు, కష్టాలు తెలిసిన వ్యక్తి కనుకే ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎం.ఆర్.ఎఫ్ సాయంతో వారిని ఆదుకుంటున్నాడన్నారు. జగన్ తాను ముఖ్యమంత్రి కాగానే సీఎం.ఆర్.ఎఫ్ పంపిణీని నిలిపేసి, పేదల ఉసురుపోసుకున్నాడని ప్రత్తిపాటి చెప్పారు. ముఖ్యమంత్రి సహాయనిధి సొమ్మును కూడా పేదలకు ఇవ్వడానికి జగన్ కు మనసు రాకపోవడం నిజంగా దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు షేక్ టీడీపీ కరీముల్లా, పఠాన్ సమాధ్ ఖాన్, జవ్వాజి మధన్ మోహన్, మద్దుమలా రవి, మద్దిబోయిన శివ, గ్రామ, వార్డు వివిధ హోదాలలో నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

**అధ్యక్షుడు గుండాల దేవిద్రాజుకు నియామక పత్రాన్ని అందిస్తున్న ఎన్నికల అధికారి లలిత కుమారి**



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 11:**

దగ్గు మళ్ళి వారి పాలెం ఆది ఆంధ్ర కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడిగా గుండాల విజయ్ డేవిడ్ రాజు దగ్గు మళ్ళి వారి పాలెం ఆదిఆంధ్ర కో-ఆపరేటివ్ ఫార్మింగ్ సొసైటీ అధ్యక్షుడిగా గుండాల విజయ్ డేవిడ్ రాజు ఏకగ్రీవంగా గెలుపొందారు .స్థానిక పట్టణంలోని ఏవివి ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎన్నికల అధికారి అసిస్టెంట్ రిజిస్టర్ లలిత కుమారి ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు .ఆది ఆంధ్ర కోఆపరేటివ్ సొసైటీ ఎన్నికల్లో మొత్తం 177 మంది సభ్యులు ఉండగా ఎన్నికలలో 158 మంది సభ్యులు పాల్గొని అధ్యక్షుడిగా గుం గుండాల విజయ్ డేవిడ్ రాజు ,ఉపాధ్యక్షుడిగా బి.వెంకటస్వామి, డైరెక్టర్లుగా బిల్లా ఎడ్విన్ రాజు,సలగల ఏసమ్మ ,కూచిపూడి పరిశుద్ధం ,మేకల సత్యానందం లను సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఎన్నికల అధికారి లలిత కుమారి వీరందరినీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని అధికారికంగా ప్రకటించారు .ఈ సందర్భంగా అధ్యక్షుడు గుండాల విజయ దేవిద్రాజు మాట్లాడుతూ ఆది ఆంధ్ర సొసైటీ ఎన్నికల్లో వరుసగా నాలుగో సారీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా సొసైటీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు .సొసైటీ సభ్యులందరూ ఒకే మాట మీద ఉండటమే దానికి నిదర్శనం ఈ ఏకగ్రీవ ఎన్నికన్నారు .అనంతరం ఎన్నికల అధికారి అసిస్టెంట్ రిజిస్టర్ లలిత కుమారి అధ్యక్షుడికి నియామక పత్రాన్ని అందించారు.

## లారీలో మృతి చెందిన డ్రైవర్ వీరభద్రయ్య



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 11 :**

నాదెండ్ల: అనారోగ్య సమస్య తీవ్రం కావడంతో తాను పనిచేస్తున్న పనిచేస్తున్న ట్రాలీలోనే డ్రైవర్ తుది శ్వాస విడిచిన సంఘటన మండలంలోని గణపవరం గ్రామంలో చోటుచేసుకుంది. నాదెండ్ల ఎస్సై జి. పుల్లారావు తెలిపిన వివరాలు ప్రకారం ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మండలం, వావిరాల గ్రామానికి చెందిన దంతాల వీరభద్రయ్య(60), చిలకలూరిపేట లోనే ఒక ట్రాలీకి డ్రైవర్గా పనిచేస్తున్నాడు. ప్రతినెల నెల చివరిలో జీతం తీసుకుని ఇంటికి వెళ్లి నాలుగైదు రోజులు ఉండి తిరిగి డ్యూటీ కి వస్తుంటాడు. గురువారం వావిరాల గ్రామం నుండి చిలకలూరిపేట వచ్చి ట్రాలీని తీసుకొని నరసరావుపేటలో మిషన్ ఎక్కించుకొని గణపవరంలో మిల్లులో మిషన్ దించేందుకు శుక్రవారం వచ్చాడు కూలీలు లేకపోవడంతో ట్రాలీని మిల్లులోనే పెట్టి ఓనర్ కు ఫోన్ చేసి తనకు ఆరోగ్య సమస్య బాగాలేదని తెలపడంతో ఓనర్ బజార్ కి వెళ్లి టాబ్లెట్లు తెచ్చుకొని వేసుకోమని చెప్పారు. దీంతో వీరభద్రయ్య బయటికి వెళ్లి గ్యాస్ ట్రబుల్ టాబ్లెట్లు తెచ్చుకొని వేసుకుని ట్రాలీలో పనుకున్నాడు. మధ్యాహ్నం సమయంలో ట్రాలీ ఓనర్ ఫోన్ చేస్తే ఫోన్ ఎత్తలేదు ట్రాలీ వద్దకు వచ్చి చూడగా వీరభద్రయ్య ట్రాలీలోనే మృతి చెంది కనిపించాడు. వీరభద్ర కు భార్య కుమారుడు, కుమార్తె కలరు. వీరభద్ర కుమారుడు నవీన్ ఫిర్యాదు మేరకు విచారించి మృతదేహాన్ని ప్రైవేటు వాహనంలో వావిలాల తరలించేందుకు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ పుల్లారావు తెలిపారు.

## గణపవరం సెక్షన్‌లో విద్యుత్ దాడులు 1,85,600/- అపరాధ రుసుము



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 11 :**

గణపవరం: సెక్షన్ పరిధిలోని14గ్రామములలో సి ఆర్ డి ఎ సర్కిల్, విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ , విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ ఎం. శ్రీనివాస రావు నేతృత్వంలో గుంటూరు టౌన్ 2 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ వై. ఏడుకొండలు, డీపీఈ %ఇ% విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సి.హెచ్. వెంకటేశ్వర రావుఆధ్వర్యంలో గణపవరం సెక్షన్ పరిధిలోని 14 గ్రామాలలో నేడు మెరుపు దాడులు నిర్వహించారు.మొత్తం 29 బృందాలుగా ఏర్పడి నిర్వహించిన ఈ దాడుల్లో అనధికారికంగా అధిక లోడు విద్యుత్ వినియోగిస్తున్న 58 సర్వీసులను గుర్తించారు. వీరికి మొత్తం రూ. 1,85,600/- అపరాధ రుసుము విధించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, విద్యుత్ చౌర్యం అనేది సామాజిక నేరం అని, దీనికి జైలు శిక్ష కూడా ఉంటుందని హెచ్చరించారు. భవిష్యత్తులో ఉన్నతాధికారుల ఆదేశాలతో అనధికార విద్యుత్ వినియోగంపై కేసులు కూడా నమోదు చేస్తామని, తరుచుగా ఇలాంటి దాడులు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

ఈ దాడుల్లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఎ. గురునాధ రావు, ఎన్. మల్లికార్జునప్రసాద్, కె. రవి కుమార్, 11 మంది అసిస్టెంట్ ఇంజనీర్లు మరియు ఇతర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ వివరాలను చిలకలూరిపేట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్. అశోక్ కుమార్ మరియు గణపవరం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి. వీరేంద్ర కుమార్ తెలియజేశారు.

# గన్నవరం లో 1కె రన్ నిర్వహించిన న్యాయవాదులు





**గన్నవరం, పెన్ పవర్, జులై 11:**
మీడియేషన్ ధ్వారా కేసుల పరిష్కారమే మధ్యవర్తిత్వం పై దేశవ్యాప్తంగా జరుగుతున్న ప్రచారంలో భాగంగా సీనియర్ న్యాయమూర్తి అరుణ శ్రీ అధ్వార్యాన్న 1కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సివిల్ జడ్జి గాయత్రీ, సీనియర్ న్యాయవాదులు అనుమోలు వెంకటేశ్వరరావు, ఎస్ వి ఎస్ ఆర్, సిహెచ్ఏ.నీరజ,సక్కుబాయ్,బార్ అధ్యక్షులు కె.సుబ్రహ్మణ్యం, జి.రవి,కోర్టు సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు మార్టూరు రోటరీ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**బల్లికురవ పెన్ పవర్ జులై 11**
పర్చూరు మండల పరిధిలోని మార్టూరు గ్రామం నందు రొటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు 40 వ వార్షికోత్సవ సందర్భంగా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమం శనివారం సాయంత్రం సాయి నగర్ రతన్ టాటా రోడ్డు ఓల్డ్ ఎం ఎస్ఎన్ కంపెనీ గ్రౌండ్ నందు నిర్వహించనున్నట్లు రోటరీ ఏఎస్ క్లబ్ ప్రెసిడెంట్ మాదాల సాంబశివరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఇనిస్టాలేషన్ ఆఫీసర్ ఆర్ ఐ జిల్లా గవర్నర్ డాక్టర్ ఎస్.వి.రాం ప్రసాద్, ఇండక్షన్ అధికారి అసిస్టెంట్ గవర్నర్ ఆర్ అంకమ్మ చౌదరి, గౌరవ అతిధి అన్న జిల్లా చైర్మన్ క్లబ్ అడ్మినిస్ట్రేషన్ అన్నే రత్న ప్రభాకర్ పి డి జి రానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా హాజరు కావాలని మాదాల సాంబశివరావు, చెరుకూరి నాగేశ్వరరావు, గోనుగుంట్ల రవికుమార్ లు విజ్ఞప్తి చేశారు.

# ఏపీలో కౌన్సెలింగ్కు ధ్రువీకరణ పత్రాలు సిద్ధం చేసుకోండి



**మచిలీపట్నం (పెన్ పవర్)జులై 11**
ఏపీరాష్ట్రంలో 2025-26విద్యా సంవత్సరానికి కన్వీనర్ కోటా సీట్ల భర్తీ కోసం త్వరలోనే కౌన్సెలింగ్కు నోటిఫికేషన్ వెలువడనుందని, విద్యార్థులు అవసరమైన ధ్రువీకరణపత్రాలను సిద్దం చేసుకోవాలని హెల్త్ యూనివర్సిటీ సూచించింది. ఆన్లైన్ దరఖాస్తు సమయంలో అవసరమయ్యే ధ్రువీకరణ పత్రాల తాత్కాలిక జాబితాను యూనివర్సిటీ విడుదల చేసింది. ఈ పత్రాలను విద్యార్థులు ముందుగానే సమకూర్చుకుంటే నోటిఫికేషన్ విడుదలైన వెంటనే దరఖాస్తు చేసుకోవచ్చని వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ రాధికారెడ్డి తెలిపారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

## - ఎస్ఐ నాగరాజు




**బల్లికురవ పెన్ పవర్ జూలై 11**
శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవరినైనా ఉపేక్షించేదని, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని బల్లికురవ ఎస్ఐ నాగరాజు హెచ్చరించారు. మండల పరిధిలోని ఫ్యాక్షన్ గ్రామమైన వేమవరంలో రాజకీయ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి శాంతి భద్రతలకు విఘాతం కలిగించడానికి ప్రయత్నిస్తున్న ఎం. హరికృష్ణ నాయక్ అనే వ్యక్తిని ముందస్తు చర్యలలో భాగంగా శుక్రవారం స్థానిక బల్లికురవ తహసిల్దార్ ఎదుట హాజరపరిచి బైండోవర్ చేశారు. వేమవరం గ్రామంలో గత 8 సంవత్సరాల నుండి పోలీస్ టికెట్ కొనసాగుతుందని ఎస్ఐ నాగరాజు తెలిపారు.

# మంగినపూడి ఫైరింగ్ రేంజ్ ప్రాక్టీసులో స్వయంగా పాల్గొన్న జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు

## ప్రతి ఒక్క బుల్లెట్ లక్ష్యాన్ని ఛేదించేలా తర్ఫీదు పొందాలి

## అత్యవసర సమయాల్లో ప్రజల, ప్రభుత్వ, ధన, ప్రాణ రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలి







**మచిలీపట్నం (పెన్ పవర్) జులై, 11**
మంగినపూడి నందుగల జిల్లా పోలీస్ ఫైరింగ్ రేంజ్ నందు పోలీస్ అధికారులకు నిర్వహించిన ఫైరింగ్ సాధన ప్రక్రియలో జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు, ఐపిఎస్. పాల్గొని ఫైరింగ్ ప్రక్రియ గూర్చి అధికారులకు పలు సూచనలు తెలియచేసినారు. ఫైరింగ్ సాధన ప్రక్రియలో జిల్లా ఎస్పీ గారు స్వయంగా పాల్గొని ఫైరింగ్ ప్రాక్టీస్ చేసే అధికారులలో ఉత్సాహాన్ని, మనోధైర్యాన్ని నింపారు. ఈ ఫైరింగ్ లో ప్రతి అధికారి పాల్గొని మంచి మెళకువలు నేర్చుకొని, ఫైరింగ్ నందు ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ..ఫైరింగ్ రేంజ్ నందు క్రమశిక్షణ అత్యంత ప్రాముఖ్యం వహిస్తుందని, కావున ఫైరింగ్ రేంజ్ అధికారుల సూచనల మేరకు ఫైరింగ్ జాగ్రత్తగా, ఏకాగ్రతతో చెయ్యాలని, ప్రతి ఒక్క బుల్లెట్ టార్గెట్ బుల్స్ ఐ పడే విధంగా తర్ఫీదు పొందాలన్నారు. కొత్తగా వచ్చిన ఆయుధాల గురించి పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకొని అత్యవసర సమయాలలో ప్రజల, ప్రభుత్వ, ధన,ప్రాణ రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు చాలా కీలకమని, అదేవిధంగా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని జిల్లా పోలీసు శాఖ యొక్క ఉన్నతి కోసం ముందడుగు వేయాలని సూచించారు.

# ప్రజా దర్బార్ లో పాల్గొన్న ఎమ్మెల్యే



**చీరాల,పెన్ పవర్,జూలై 11**
చీరాల క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించిన చీరాల నియోజకవర్గం శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య . ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను స్వయంగా విని వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేసేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు చీరాల నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. ప్రజా దర్బార్ ద్వారా ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరించే దిశగా పని చేస్తామన్నారు. బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు పని చేయాలని సూచించిన ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య . చీరాల నియోజకవర్గ ప్రజల నుండి స్వయంగా ఫిర్యాదులను స్వీకరించారు రానున్న రోజుల్లో చీరాల నియోజకవర్గంలోని అన్నీ గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తామని చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. సుమారుగా 165 అర్జీలు రాగా పెన్షన్ 40 అర్జీలు ఇళ్ల స్థలాలు 120 అర్జీలు ఇతర సమస్యలు 5 అర్జీలు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్ ఏఎంసీ చైర్మన్ జనార్ధన్ చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్థికలోటులో కూడా 80 శాతం హామీలు

## - ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**పెన్ పవర్, గుంటూరు, జులై: 11**
ఆంధ్రప్రదేశ్ లో ఆర్థిక లోటు ఉన్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 80 శాతం హామీలను మొదటి ఏడాదిలోనే అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శుక్రవారం 34, 38వ డివిజన్ లలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పర్యటించి, ఎన్డీయే కూటమి ప్రభుత్వం అమలు చేసిన హామీలను వివరిస్తూ, రూపొందించిన కరపత్రాన్ని ప్రజలకు వివరించి, వారి నుండి సమస్యలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఈ రోజు గుంటూరు గుజ్జనగుండ్ల, ఫాతిమాపురంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగింది. అనేకమంది తల్లులు తమకి తల్లి వందనం ద్వారా ఇంటిలో ఉన్న పిల్లలందరికీ డబ్బులు అందాయని ఆనందం వ్యక్తం చేశారు. మరో వైపు యువత "రాష్ట్రానికి పరిశ్రమలు రావటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, అమరావతి నిర్మాణం పూర్తి చేసి తమ భవిష్యత్తుకి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భరోసా కల్పిస్తారన్న నమ్మకం తమకు ఉన్నదన్నారు. స్థానిక డివిజన్ లో పేదలు తమకి ఇళ్లకు బి-ఫారం పట్టాలు కావాలని అడుగుతున్నారని, చర్చి కూడా అడుగుతున్నారని వీటన్నిటిని పరిశీలించి ప్రజలందరికీ న్యాయం చేసేలా చేస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో సింహాద్రి కనకాచారి, మల్లె ఈశ్వర రావు, తాళ్ళ వెంకటేశ్ యాదవ్, మానం పద్మ . మానం శ్రీనివాస్,షేక్ అన్వర్, పఠాన్ అస్మా, మన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక విద్యారంగంలో నిపుణులుగా ఎదగాలి

## అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్




**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 11**
విద్యార్థులు సాంకేతిక విద్యారంగంలో నిపుణులుగా ఎదగాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం చల్లపల్లిలోని విజయ క్రాంతి జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగిస్తూ ఇంటర్ విద్యార్థులు ప్రతిభతో పాటు కమ్యూనికేషన్స్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, ఎంపీపీ కోట విజయ రాధిక, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, సిఐ కే.ఈశ్వరరావు, ఎస్.వీ.ఎల్ క్రాంతి విద్యాసంస్థల చైర్మన్ దుట్టా ఉమామహేశ్వర రావు, కళాశాల ప్రిన్సిపాల్ దుట్టా శివప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కన్వీనర్ గా సుభాష్ దినకర్



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 11:**
లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కన్వీనర్ గా బాపట్ల పట్టణంలోని ప్యాడిసన్ పేటకు చెందిన అత్తులూరి సుభాష్ దినకర్ ని లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దళాధిపతి మాజీ ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్ ఆదేశాల మేరకు నియమించడం జరిగినది.జిల్లా కన్వీనర్ గా తనకి అప్పగించిన బాధ్యతలను నెరవేరుస్తానని పార్టీ అధ్యక్షులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నిషేధిత గుట్కా, పొగాకు అమ్మితే కఠిన చర్యలు: అర్బన్ సీఐ రమేష్

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 11**
పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలల వద్ద నిషేధిత గుట్కా, పొగాకు ఉత్పత్తులను అమ్మినట్లయితే సంబంధిత షాపులపై కఠిన చర్యలు తీసుకుంటామని గురువారం చిలకలూరిపేట పట్టణ స్టేషన్లో సీఐ రమేష్ తెలిపారు. సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన 'ఆపరేషన్ సేఫ్ క్యాంపస్' కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. ప్రతి స్కూలు, కాలేజీలకు 100 మీటర్ల సమీప దూరంలో ఉన్న దుకాణాలలో తనిఖీలు చేపడుతున్నామని చెప్పారు. పొగాకు సంబంధించిన చుట్ట బీడీ సిగరెట్లు దుకాణాల్లో అమ్మవద్దని పొగాకు వలన విద్యార్థుల జీవితాలు చెడు వ్యసనాలకు బానిసగా మార్చే అవకాశం కలుగుతుందని విద్యార్థులను మంచి మార్గంలో నడవాలంటే వారి పాఠశాల చుట్టూపక్కలనుంచిమంచి. వాతావరణంఉండాలని ఆయన కోరారు విద్యార్థులు పట్టణ ప్రజలు చెడు వ్యసనాలకు అలవాటు పడి యువత వారి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. డ్రగ్స్ సేవించినా విక్రయించిన వారి వద్ద కలిగి ఉన్న రవాణా చేస్తున్న చట్టరీత్యా నేరమని ఆయన పేర్కొన్నారు ప్రతి ఒక్కరూ వీటిని నిషేధించాలని అన్నారు.పట్టణంలోని ఎవరైనా కలిగి ఉన్న తమకు సమాచారం అందించాలని వారి యొక్క వివరాలను గోపిగా ఉంచుతామని సీఐ పట్టణ ప్రజలను కోరారు.

